విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 11, నవంబర్ 2023

కరువు సహాయక చర్యలు చేపట్టడంలో విఫలం

- హెచ్ఎల్ సి,హంద్రీ నీవా, జీబీసీ కాలువల కింద 40 ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం
- పుట్టపర్తికి వచ్చిన ముఖ్యమంత్రి కరువు రైతులను విస్మరించడం శోచనీయం
- ఈనెల 14,15న తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు
- కూడేరులో గంజితాగి నిరసన తెలిపిన సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-కూడేరు: అనంతపురం జిల్లాలో తీవ్రమైన కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ సహాయక చర్యలను చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ అన్నారు. శుక్రవారం కూడేరు లోని సచివాలయం 2ముందు మూకట్లలో గంజితాగి నిరసన తెలిపారు. సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ అధ్యక్షతన జరిగినకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు లేక పంటలు పూర్తిగా ఎండిపోయాయి అన్నారు, దీనివల్ల రైతులకు లక్షలాది రూపాయల పంట నష్టం జరిగిందన్నారు, జిల్లాలో 31 మండలాల్లో పూర్తిగా కరువు ఏర్పడిందన్నారు, ఉరవకొండ నియోజకవర్గంలో ఖరీఫ్, రబీ సీజన్లో రైతులు సాగుచేసిన వేరుశనగ, పప్పు శనగ, కంది, పత్తి తదితర పంటలు పూర్తిగా దిగుబడిని కోల్పోయాయన్నారు. మరోపక్క హెచ్ఎల్ సి,హంద్రీ నీవా, జిబిసి కాలువల కింద దాదాపు 40 వేల ఎకరాలలో పంటలు సాగుచేసిన రైతులు పంట పూర్తి అయ్యే వరకు నీరు వస్తాయా లేదా అన్న అనుమానాల్లో ఉన్నారని అన్నారు. వరుస కరువుల వల్ల అప్పులు పెరిగిపోయి కుటుంబ పోషణ కూడా భారమై అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు, గ్రామాల్లో పశువులకు కూడా పశుగ్రాసంచ తాగునీరు లభించడం లేదన్నారు. రైతులు, కూలీలు. వ్యవసాయ పనులు లేక ఇతర ప్రాంతాలకు వలస వెళ్తున్నారన్నారు. జిల్లాలో ఇంత తీవ్రంగా కరువు పరిస్థితులు ఉంటే ప్రభుత్వం కరువు మండలాలుగా ప్రకటించి చేతులు దులుపుకున్నదే కానీ రైతాంగాన్ని ఆదుకోవ దానికి ఎలాంటి చర్యలు చేపట్టలేదు అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పుట్టపర్తికి వచ్చి కరువు రైతులకు ఎలాంటి హామీ ఇవ్వకుండా మోసం చేశారన్నారు. రైతు భరోసా డబ్బులు కూడా విడతలవారీగా వేస్తున్నారన్నారు అన్నారు. జిల్లాలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలన్నారు. ఆహార పంటలకు ఎకరాకు రూ.25 వేలు, అగ్రికల్చర్ పంటలకు ఎకరాకు రూ.50 వేలు, హార్టికల్చర్ పంటలకు ఎకరాకు రూ.లక్ష నష్టపరిహారం ఇవ్వాలని, అన్నిరకాల రుణాలు రద్దు చేయాలని, కరువు సహా యక చర్యలు చేపట్టి గ్రామాలలో ఉపాధి పనులు కల్పించాలని, వర్షాలు లేక పంటలు వేయని వారికి ఎకరాకు రూ.15 వేల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14,15వ తేదీలలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అప్పటికి కూడా ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తోందన్నారు. కార్యక్రమంలో సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి జే మల్లికార్జున, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.గోపాల్. రైతు సంఘం తాలూకా కార్యదర్శి మనోహర్. సిపిఐ మండల కార్యదర్శి నారాయణమ్మ. వ్య.కా.సం తాలూకా కార్యదర్శి మలరాయుడు, నాయకులు ఖాసిం ముత్యాలన్న తదితరులు పాల్గొన్నారు.

తక్షణమే కరువు సహాయక చర్యలు చేపట్టాలి

సిపిఐ రైతు సంఘం నాయకులు..

వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-ఆత్మకూరు: కరువు సహాయక చర్యలు టాప్ చేపట్టాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం స్థానిక ఆత్మకూరు సచివాలయం, 1 సనప సచివాలయం 2, బి, యాలేరు,3 మద్దిగుబ్బ4 గ్రామ సచివాలయం తలుపూరు, 5, పంపనూరు, సెక్రెటరీ మేడంకు,వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ సనప నీళ్లపాల రామకృష్ణ సిపిఐ మండల సహాయ కార్యదర్శి బండారు శివ మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాభావంతో కరువు నెలకొందన్నారు. తక్షణ కరువు సహాయక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. గొర్రెలు, పశులకు నీరు, పశు గ్రాసం సరఫరా చేయాలన్నారు. ప్రతి కుటుంబానికి ఉపాధి హామి పథకం ద్వార పని కల్పించాలన్నారు. ఉచితంగా 30 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. బోరు బావులు 9 గంటలు విద్యుత్ సరఫరా చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో వ్య.కా.సం రాప్తాడు నియోజకవర్గం ఉప అధ్యక్షులు బి.రామాంజనేయులు, మస్తాన్, ముత్యాలప్ప, గోపాల్ నాయక్, అనంతయ్య పాల్గొన్నారు.

పంట రుణాలు రద్దు చేయాలి

గీ సీపీఐ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-యాడికి: పెద్దవడుగూరు మండలం రైతులు నష్టపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని, రైతుల అన్ని రకాల పంట రుణాలు రద్దు చేసి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ శుక్రవారం సిపిఐ సీనియర్ నాయకులు సూర్యనారాయణ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి వెంకటరాముడుయాదవ్, రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి ఆదినారాయణయాదవ్ ఆధ్వర్యంలో సిపిఐ నాయకులతో కలిసి పెద్దవడుగూరు మండలంలోని క్రిష్టిపాడు గ్రామ సచివాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ రెడ్డి, వెంకటరాముడు యాదవ్ మాట్లాడుతూ పంట నష్టపోయిన ప్రతిరైతుకు ఎకరాకు రూ.50 వేలు నష్టపరిహారం అందించాలన్నారు, రైతులు తీసుకున్న రుణాలు అన్ని రద్దుచేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలని, ఉచితంగా పశుగ్రాసం పంపిణీ చేయాలని, జాతీయ విపత్తుల నిర్వహణ కింద కేటాయిస్తామన్న రూ.4 వేల కోట్లు కేటాయించాలని సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పోలా రంగస్వామి,నారాయణస్వామి, బాలా నాయుడు, అల్లా బకాష్, శేషు గౌడు, రామాంజనేయులు, చారుకొండ వెంకటరాముడు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలను పరిష్కరించండి...

కలెక్టర్‌కు ఎమ్మెల్సీ శివరామిరెడ్డి విజ్ఞప్తి



విశాలాంధ్ర-ఉరవకొండ: జిల్లాలో నెలకొన్న ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం అనంత పురం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ గౌతమికి ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి కలిసి విజ్ఞప్తి చేశారు. జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా 28 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రభుత్వం ప్రకటించిందని, కానీ బెళుగుప్ప, బొమ్మనహాళ్, యల్లనూరు మండలాలను ప్రకటించలేదని వాటిని కూడా ప్రకటించాలన్నారు. వలసలు నివారించడానికి 150 దినాలకు పెంచాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ జాబ్ కార్డు మంజూరు చేసి పని కల్పించాలని కోరారు. జిల్లాలో తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, కాలువలలో నీటి లభ్యత మరికొన్ని రోజులే ఉంటుంది కనుక అన్ని చెరువులు, సమ్మర్ స్టోరేజీ ట్యాంక్‌లను అదనపు మోటార్ల ద్వారా యుద్ధ ప్రాతిపాదికన పూర్తిగా నింపాలని పేర్కొన్నారు. జె.జె.యం పథకాన్ని వేగవంతంగా పూర్తి చేసేలాకాంట్రాక్టర్లపై ఒత్తిడి పెంచాలని, ఉరవకొండ, వజ్రకరూరు మండలాలలో నివసిస్తున్న గిరి భూములు కలిగిన ప్రతి ఒక్కరికీ క్రాప్‌లోన్ మంజూరు చేయాలని కోరారు. స్వచ్ఛభారత్ మిషన్ పథకం కింద జిల్లా వ్యాప్తంగా వివిధ గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న హరిత సభ్యులు/ పారిశుద్ధ కార్మికులకు నెలవారీ వేతనాలు వెంటనే చెల్లించాలని వినతిపత్రం అందజేశారు.

దొంగతనాల కేసులు ఛేదించండి

- రికవరీల్లో పురోగతి సాధించండి
- ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: దొంగతనాల కేసుల ఛేధింపు, రికవరీల్లో పురోగతి సాధించాలని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని సి.ఐలు, ఇన్స్పెక్టర్ల రైటర్లతో ఎస్పీ డీపీఓ నుండీ జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న ప్రాపర్టీ అఫెన్సెస్ మరియు ఎన్‌బిడబ్ల్యు లపై సమీక్ష చేశారు. దొంగతనాల కేసుల్లో ఈ ఏడాది ఆఖరులోపు 70 శాతం రికవరీ ఉండేలా కృషి చేయాలన్నారు. ముందస్తు చర్యలు చేపట్టి దొంగతనాలు జరుగకుండా చూడాలన్నారు. ఎన్‌బి డబల్యు (నాన్ బెయిలబుల్ వారంట్లు)లను పక్కాగా అమలు పరచాలన్నారు. ఒకవేళ ఎన్‌బిడబ్ల్యూ అమలు కాని పరిస్థితుల్లో ప్రొక్లమేషన్ ఆర్డర్స్ ప్రొసీజర్ ను మొదలు పెట్టాలన్నారు. ఈ జూమ్ కాన్ఫరెన్స్‌లో జిల్లాలోని సి.ఐలు, ఇన్స్పెక్టర్ రైటర్లు ఆయా సర్కిల్ కార్యాలయాల నుంచి పాల్గొన్నారు.

హెచ్‌ఎల్‌సి వంతెనపై ప్రయాణం భయానకం..

- శాశ్వత పరిష్కారం చూపాలి..
- సిపిఐ మండల కార్యదర్శి ఎం.గౌస్ పీర్

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్లు మండలం నుండి నాగేపల్లి మీదగా దర్గా హొన్నూరుకు పోయే వివిధ గ్రామ వాహనదారులకు హెచ్‌ఎల్‌సి వంతెనపై ప్రయాణం చేయాలంటే భయంతో వణికిపోవాల్సి వస్తున్నదని, సిపిఐ మండల కార్యదర్శి ఎం.గౌస్ పీర్ పేర్కొన్నారు. శుక్రవారం హెచ్చెల్సీ వంతెనను సిపిఐ నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాల్యం తర్వాత నాగేపల్లి దగ్గర హెచ్‌ఎల్‌సి, పాతకాలం నాటి బ్రిడ్జి ఉందని, దీని ప్రక్కన కొత్త బ్రిడ్జికి పిల్లర్స్ వేశారని, వంతెన కట్టడం మరిచారన్నారని మండిపడ్డారు. ఇది ఎప్పుడు పూర్తవుతుందో కూడా తెలియని పరిస్థితి ఉందని, పాతది ఎప్పుడు కూలుతుందో తెలియదని? వర్షం వస్తే నీళ్లు బ్రిడ్జి మీద నిల్వ ఉండడం, ఆ బ్రిడ్జి మీద ఉన్న వర్షపు నీళ్లు, సైతం మళ్లించే, సమయం, హెచ్ ఎల్ సి అధికారులకు, ఆర్ అండ్‌బి శాఖ అధికారులకు లేకపోవడం శోచనీయం అన్నారు. అంతేకాకుండా, వంతెన ఇప్పుడు పూర్తిగా శిథిలవస్థకు చేరుకున్నదని, వర్షం వస్తే వందలాది మంది ప్రజలు, స్కూల్ పిల్లలు ప్రయాణిస్తున్న ఆ వంతెన ఎప్పుడు కూలుతుందో తెలియదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు, తమ నిర్లక్ష్యాన్ని వీడి వంతెన సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహించరాదని హితువు పలికారు. లేకుంటే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. తక్షణమే ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించుకొని వంతెన నిర్మాణం చేసి శాశ్వత పరిష్కారానికి చూపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ముల్లా శర్మాన్, పట్టణ కార్యదర్శి కే.మహబూబ్బాషా, పట్టణ సహాయ కార్యదర్శి జీఎం భాషా, ఏపీ రైతు సంఘం తాలూకా అధ్యక్షుడు ఎస్. బషీర్, రైతు సంఘం నారాయణస్వామి, మల్యం శాఖ కార్యదర్శి చందా హుస్సేన్ పాల్గొన్నారు.

పదో తరగతి పరీక్ష ఫీజులో దోపిడీ

విశాలాంధ్ర - జెఎన్‌టియుఏ : జిల్లాలో పదవ తరగతి పరీక్ష ఫీజును ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు నిబంధనలు ఉల్లంఘించి వసూలు చేస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యపు వైఖరిపై ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ముందు ధర్నా శుక్రవారం ధర్నా చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమణయ్య, కుల్లాయస్వామి మాట్లాడుతూ.. నిత్యం కరువు కాటకాలకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో ఫీజుల దోపిడీనే కాకుండా కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు పరీక్ష ఫీజులోనూ దోపిడీ చేయడం బాధాకరం అన్నారు. పదవ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు రూ.125లైతే ఒక్కో విద్యార్థి నుంచి రూ.800 నుంచి రూ.వెయ్యి వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇంకా ఇంటర్నేషనల్ స్కూల్, టెక్నో సి బ్యాచ్ ఐకాన్, కొస్పర్క్ లాంటి కోర్సుల పేరిట లక్షల రూపాయలు దోపిడీ చేశారని, అలాంటి పాఠశాలలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వంశి నగర సహాయ కార్యదర్శి మంజు నాయకులు విశ్వ ఆనంద్ శశి రాంబాబు కార్తిక్ ఈశ్వనాథ్ మహేష్ రాజేష్ ప్రసన్న ఆనంద్ మహేష్ హరిక్రిష్ణ పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి...

విశాలాంధ్ర-ఉరవకొండ: దీపావళి బాణాసంచా విక్రయాలు జరిగే ప్రాంతంలో వ్యాపారులు కచ్చితంగా నిబంధనలు పాటించాలని ఉరవకొండ తాహసిల్దార్ శ్రీధర్ మూర్తి తెలిపారు. శుక్రవారం స్థానిక తాహసిల్దార్ కార్యాలయంలో బాణాసంచా వ్యాపారులతో ఆయన సమావేశాన్ని నిర్వహించారు. తాసిల్దార్ మాట్లాడుతూ బాణాసంచా విక్రయాలు జరిగే ప్రాంతాల్లో అగ్నిమాపక చర్యలు తప్పక పాటించాలన్నారు. అధిక ధరలకు బాణాసంచా విక్రయాలు జరపరాదని, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఉరవకొండప్రభుత్వ హైస్కూల్ కళాశాల మైదానంలో 8 షాపులకు మాత్రమే అనుమతులు మంజూరు చేశామని చెప్పారు.కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి భీమలింగయ్య, ఉరవకొండ పంచాయతీ కార్యదర్శి గౌస్‌సాహెబ్, ఏఎస్ఐ పాల్గొన్నారు.

అనంత వైద్య కళాశాలకు దేశంలో ప్రథమ స్థానం

- రక్షణ శాఖకు విరాళాల సేకరణలో అనంత వైద్య కళాశాల దేశంలోనే ఫస్ట్..

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: భారత రక్షణ మంత్రిత్వ శాఖకు విరాళాల సేకరణలో అనంత వైద్య కళాశాల దేశంలోని అన్ని కళాశాలల కంటే ఎక్కువ మొత్తాన్ని సుమారు రూ.2,03,553లు 2022వ సంవత్సరంలో పంపించి ప్రథమ స్థానాన్ని పొందింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్.మాణిక్యరావు మాట్లాడుతూ మా అనంత వైద్య కళాశాల పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ మైరెడ్డి నీరజ ఆధ్వర్యంలో గత సంవత్సరం నవంబర్ 19 నుంచి 25 వరకు ఎన్ ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు కృషితో మెడికల్ కళాశాలలోని అందరు ఉపాధ్యాయులు, మెడికోలు, పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులు, అనంత సర్వజన ఆసుపత్రి నర్సులు, వివిధ పారామెడికల్ కళాశాలల విద్యార్థులు విరాళాలు అందించగా ఆ నిధిని భారత రక్షణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వయం ప్రతిపత్తి సంస్థ నేషనల్ ఫౌండేషన్ ఫర్ కమ్యూనల్ హార్మోనికి పంపించామని, దేశంలోని డిగ్రీ, ఇంజనీరింగ్, మెడికల్, అగ్రికల్చరల్ లాంటి అనేక వేల విద్యాసంస్థలు పంపిన విరాళాలలో మన అనంత వైద్య కళాశాల దేశంలోనే ప్రథమ స్థానం సంపాదించడం నిజంగా అభినందనీయమని అన్నారు. 2021 వ సంవత్సరంలో దేశంలో 11వ స్థానం, 2022లో ప్రథమ స్థానం పొందడం కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. ఈ మొత్తాన్ని కుల మతాల ఘర్షణ వలన, ఉగ్రవాదుల దాడుల వలన తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ బాలబాలికుల విద్య వైద్య వసతి ఇతర సదుపాయాల కోసం రక్షణశాఖ ఉపయోగిస్తుందని తెలిపారు. ఢిల్లీ నుంచి వచ్చిన ఎన్ఎఫ్‌సి హెచ్ మ్యాగజైన్‌ను ప్రిన్సిపాల్‌కు కళాశాల అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ మేడా ఆత్మరామ్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశి నాయుడు చూపించారు. ఈ ఘనతకు మూల కారణం మా పూర్వ ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ నీరజ మేడం అని, ఎన్ఎస్ఎస్ వైద్య విద్యా ర్థులను, ప్రోగ్రామ్ ఆఫీసర్ ఆదిరెడ్డి పరదేశినాయుడును ప్రిన్సిపాల్ అభినందించారు.

పేదల అభ్యున్నతికి టిడిపి కృషి

- మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపిస్తే పేదల అభివృద్ధి, అభ్యున్నతే ధ్యేయంగా కృషి చేస్తామని అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాజీవ్ కాలనీ పంచాయతీ పరిధిలోని మరాఠీ కాలనీలో ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రభాకర్ చౌదరి హాజరై బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం ప్రభుత్వం చేపట్టే పథకాల గురించి వివరించారు.మరాఠీ కాలనీ మరింత అభివృద్ధి చేస్తామని, మిగతా పేదవారికి కూడా ఇల్లు కట్టిస్తామన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించి చంద్రబాబును సీఎం చేసుకుందామన్నారు. కార్యక్రమంలో తలారి ఆదినారాయణ, డిష్ నాగరాజు, పోతుల లక్ష్మీనరసింహులు, సురేంద్ర, రిటైర్డ్ ఎస్పి షేక్షావలి, నబీ రసూల్, ముక్తియార్, రాయల్ రఘు, విజయ్ శ్రీరెడ్డి, సంగా తేజస్విని, వరలక్ష్మి పాల్గొన్నారు.

మైసూర్ బెబ్బులి..టిప్పు సుల్తాన్

జయంతి సభలో వక్తలు

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వాతంత్ర సమరయోధుడు, మొదటి జాతీయవాది అనేక పాలన సంస్కరణ ప్రవేశపెట్టిన వ్యక్తి గొప్పవీరుడు మైసూరు పులిగా పేరు గాంచిన టైగర్ టిప్పు సుల్తాన్ జయంతిని, ఉరవకొండలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.స్థానిక మదీనా మస్జీద్‌లో "టిప్పు సుల్తాన్ ఇతఃద్ ఉల్ ముస్లిమీన్ ".టైం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ బాష, ముస్లింలు, మత పెద్దలు ఇమామ్‌ల ఆధ్వరంలో ప్రతేక దువా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రియాజ్ బాష మాట్లాడుతూ బ్రిటీష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా సంక్షేమం కోసం ఎన్నో ధైర్య సాహసాలను ప్రదర్శించిన రాజు టిప్పుసుల్తాన్ అని కొనియాడారు. ఆయన గొప్ప ఆశయాలను ప్రతిఒక్కరూ అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. నేటి రాజకీయ పార్టీలు ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే పరిగణిస్తున్నాయని, ముస్లింల జనాభా దామాషా ప్రకారం విద్య, ఉద్యోగ, ఉపాధి, రంగంలో న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గుజరీ బాష, ఖాదర్, కండెక్టర్ మాబు, బాష, ఖాజా, మౌజం ఖాసీంసాబ్, బళ్లారి మాబు టిప్పు సుల్తాన్‌కు ఘనంగా నివాళులర్పించారు.

చెకుముకి పోటీ పరీక్షలు..

విశాలాంధ్ర-ఉరవకొండ: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం ఉరవకొండ వజ్రకరూరు, విడపనకల్లు మండలాల్లో అన్ని పాఠశాలల్లో 8,9,10వ తరగతి విద్యార్థులకు "చెకుముకి టాలెంట్ టెస్ట్" నిర్వహించామని జన విజ్ఞాన వేదిక ఉరవకొండ కోఆర్డినేటర్ తాటికొండ వెంకట్ తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన 8,9,10 తరగతులలో ఒక్కొక్కరు చొప్పున ముగ్గురు ఒక టీమ్‌గా 1295 మంది విద్యార్థులు పోటీ పరీక్షలకు హాజరైనట్లు తెలిపారు.

మహిళా సమాఖ్య సభలు జయప్రదం చేయండి

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: మహిళా సమాఖ్య రాష్ట్ర 15వ మహాసభలను జయప్రదం చేయాలని మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక సిపిఐ కార్యాలయంలో పోస్టర్లు విడుదలచేసి వారు మాట్లాడుతూ మహాసభలు ఈనెల 18 19 ప్రతినిధులకు సమావేశం 17 తారీకు నంద్యాలలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న మహిళా సమాఖ్య నాయకులు ప్రతినిధులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు రాప్తాడు విద్యార్థులు

విశాలాంధ్ర-రాప్తాడు

చిత్తూరు జిల్లాలోని బంగారు పాలెంలో ఈ నెల ఆఖరులో జరగనున్న అండర్-14 బాల బాలికల ఖోఖో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలకు అనంతపురం జిల్లా జట్టుకు రాప్తాడు జెడ్పీ ఉన్నత పాఠశాల క్రీడాకారులు నందకిషోర్, లోకరాజు, పవిత్ర, లిఖిత, కాకినాడలో జరగబోయే అండర్-17 బాల బాలికల ఖోఖో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎ.గణేష్‌కుమార్ ఎంపికైనట్టు పాఠశాల పి.డీలు బి. రాజశేఖర్ రెడ్డి, ఎస్.కేశవమూర్తి, పాఠశాల హెచ్‌ఎం బి.నర్సింహులు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు సాంబశివ, కేశవయ్య, సాయిప్రసాద్, లక్ష్మన్న, గోపాల్‌రెడ్డి, అర్షద్, సుధారాణి, రోజరమణి, సీనియర్ క్రీడాకారుడు చిట్రా ఆదినారాయణ, ఖోఖో క్రీడాకారులు చైతన్య, తరుణ్, నగేష్ అభినందించారు.

రైతులను, కూలీలను ఆదుకోవాలి..

విశాలాంధ్ర-శింగనమల: మండల వ్యాప్తంగా 50 ఏళ్లలో లేని కరువు ఈ సంవత్సరం వచ్చిందని, రైతులను కూలీలను ప్రభుత్వం ఆదుకోవాలని, సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం చల్లకంచెరువు సచివాలయ కార్యదర్శికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు లేనందున బోరుబావుల కింద సైతం పంటలు కూడా ఎండిపోతున్నాయని, అప్పులు పెరిగిపోయి కుటుంబ పోషణ భారమై తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని, అన్ని పంట రుణాలు వెంటనే రద్దుచేసి, కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, ఎకరాకు రూ.50 వేలు, హార్టికల్చర్ పంటలకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు, కార్యక్రమంలో లక్ష్మీ రంగయ్య, ఇరువెందుల శ్రీరాములు, రవిశంకర్ నాగరాజు, కోనప్ప, కొరివిపల్లి సూరి, పుల్లన్న, పెద్దన్న, ఆదినారాయణ, మునయ్య, వెంకటరమణ, ధన, ఓబులేసు పాల్గొన్నారు.

రుణాలు రద్దుచేసి.. కొత్త రుణాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: రైతులు తీసుకున్న పాత రుణాలన్నీ రద్దుచేసి కొత్త రుణాలు ఇవ్వాలని సిపిఐ పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సజ్జల దిన్నె గ్రామ సచివాలయం వద్ద నిరసన తెలిపి, రైతుల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు నష్టపోయిన ప్రతి రైతుకు ఏకరాకు 50 వేలు నష్ట పరిహరము అందించాలన్నారు. రైతులకు పశుగ్రాసం పంపిణీ చేయాలన్నారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు 90% సబ్సిడీతో అందించాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని లేనిపక్షంలో రైతులతో కలిసి పలురూపాలలో నిరసనలు తెలుపుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాలరాజు, రామాంజనేయులు, రజక వృత్తిదారుల సమైక్య సంఘం పట్టణ అధ్యక్షుడు శ్రీరాములు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు నాగేంద్ర, రామాంజనేయులు, నాయక్, అబ్రహం, శీనా గౌడ్, రైతులు పాల్గొన్నారు.

ఈపిఎఫ్‌ను ఖాతాల్లో జమ చేయాలి

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం: అనంతపురం నగర పాలక సంస్థ మేయర్ వసీం సలీమ్‌కి ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా రాజేష్‌గౌడ్ మాట్లాడుతూ నగర పాలక సంస్థ పరిధిలోని మున్సిపల్ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు,2011 సం,ల్లో పెండింగ్‌లో ఉన్న 9 నెలల ఈ పి ఎఫ్ 45 లక్షల సొమ్మును ఈ పి ఎఫ్ కార్యాలయానికి జమచేసిన కార్మికుల ఖాతాల్లోకి పడలేదన్నారు,కార్మికుల వివరాలు ఈ పి ఎఫ్ వారికి ఇవ్వడానికి కుంటిసాకులు చెబుతూ కాలయాపన చేస్తున్నారన్నారు, 12 సం.లు గడిచిన ఒక చిన్న సమస్య పరిష్కరించలేకపోవడం పాలకవర్గం, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ సమస్య వలన 309 మంది కార్మికులకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు చిరంజీవి, వేణు గోపాల్,ప్రసాద్, రామాంజనేయులు,నాగరాజు పాల్గొన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి..

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం: పంట నష్టపోయిన ప్రతి రైతుకు రుణమాఫీ, నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలెం నారాయణ స్వామి డిమాండ్ చేశారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని దండువారిపల్లె రైతు భరోసా కేంద్రంలో కార్యదర్శి రాజు కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కరువు మండలాలుగా ప్రకటించిన నేటికీ ఇన్పుట్ సబ్సిడీ, పంటల బీమా పరిహారం పై అధికారులు, ప్రభుత్వం చర్యలు చేపట్టడంలో నిర్లక్ష్యపు వైఖరి సరి కాదన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి కె.మరిస్వామి, రైతు సంఘం నాయకులు బండి రామకృష్ణ పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 11, నవంబర్ 2023

జగన్మోహన్‌రెడ్డి ఉన్నంతవరకు టీడీపీకి మనుగడలేదు

- ఎమ్మెల్యే శంకరనారాయణ

విశాలాంధ్ర-రొద్దం: స్థానిక 1,2,3 సచివాలయాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, పెనుగొండ ఎమ్మెల్యే మాలకొండ శంకర్ నారాయణ సచివాలయం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీకి మనుగడలేదని అన్నారు. అన్నివర్గాలకు నేరుగా సంక్షేమ నిధులు, సంక్షేమ పథకాలు అందిస్తూ జగన్మోహన్‌రెడ్డి చేసి పేద ప్రజల మన్ననలు పొందారని కొనియాడారు, కార్యక్రమంలో ఎంపీపీ చంద్రశేఖర్, ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, తాహసిల్దార్ అనంత ఆచారి, ఈవోఆర్డీ కేశవరెడ్డి, స్వచ్ఛంద రాష్ట్ర డైరెక్టర్ బి.నారాయణరెడ్డి, జిల్లా సాంస్కృతిక అధ్యక్షులు మారుతి రెడ్డి, కన్వీనర్ తిమ్మయ్య, నాయకులు నారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ రెడ్డి, రాము, నర్సింలు పాల్గొన్నారు.

దెబ్బతిన్న వరిపైర్ల పరిశీలన

విశాలాంధ్ర-రొద్దం : చెరువుకట్ట కింద తుఫాను వర్షం వల్ల చేతికొచ్చిన 500 ఎకరాల్లో వరి పంట నేలమట్టమై రైతులకు అపారనష్టం కలిగించింది. వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు పంటను పరిశీలించి నష్టం అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేశారు. కాగా పెనుగొండ ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర్ నారాయణ శుక్రవారం వరి పంటను పరిశీలించి నష్టపోయిన రైతులను ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కలిపి శ్రీనివాసులు ఎంపీపీ చంద్రశేఖర్ స్వచ్ఛంద రాష్ట్ర డైరెక్టర్ కన్వీనర్ తిమ్మయ్య నాయకులు మారుతీరెడ్డి నారాయణరెడ్డి లక్ష్మీ నారాయణ రెడ్డి, వ్యవసాయఅధికారి నివేదిత పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయంపై పార్టీ జెండాలేమిటి?

- సిపిఐ నాయకులు ..

విశాలాంధ్ర-గోరంట్ల: ప్రజలకు ఏది తెలియదులే అని రాజ్యాంగాన్ని తిరగరాయడమనేది దురాలోచన అని సీపీఐ నాయకుల ఆగ్రహం వ్యక్తం చేస్తూ తహసిల్దార్ రంగనాయకులకు వినతిపత్రం సమర్పించారు, పెనుగొండ నియోజకవర్గం గోరంట్లలోని ఒక సచివాలయంలో, పంచాయతీ ఆఫీస్ ముందు పార్టీ జెండా ఎగరవేయడం అనేది రాజ్యాంగ ఉల్లంఘన అన్నారు. గోరంట్ల మండలంలో ఏ పార్టీ ముందుకు వస్తే ఆ పార్టీ జెండా ఎగరవేస్తారా అని, భారత రాజ్యాంగం తిరగరాస్తారా అని ప్రశ్నించారు. భారత రాజ్యాంగం జెండా ఉండాలి తప్ప పార్టీలు జెండాలు ఎగరవేయడాన్ని సిపిఐగా ఖండిస్తున్నామన్నారు, ఎమ్మెల్యే పార్టీ జెండా ఎగరవేయడం సరికాదన్నారు, ఈ ఘటనపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి సురేష్ బాబు, వెంకటేష్, మహేష్, శంకర్, బాబు పాల్గొన్నారు.

జగన్మోహన్ రెడ్డితోనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-అగళి: జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయితేనే ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందుతాయని మండల వైకాపా నాయకులు పేర్కొన్నారు. మండల జేసీఎస్ కన్వీనర్ మహేంద్ర ఆధ్వర్యంలో రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాల లేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ జెండా ఆవిష్కరించారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంపై సచివాలయం ఆవరణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సచివాలయం వద్దకు వెళ్లి వివిధ అభివృద్ధి పథకాలు సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ మహేంద్ర వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు కో ఆప్షన్ సభ్యులు నాసిర్ సాబ్ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బిదురమ్మ చంద్రప్ప సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప ఎంపిటిసి సభ్యులు మంజుల సతీష్ మాజీ ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాస్ సర్పంచ్ సరస్వతి వెంకటస్వామి బీసీసెల్ నాయకుడు లింగరాజు పాల్గొన్నారు. కాగా పార్టీ మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ వర్గం హాజరుకాకపోవడం గమనార్హం.

రూ.12.60కోట్లతో ధర్మవరం అభివృద్ధి

భూమి పూజ నిర్వహించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: ధర్మవరం పట్టణాన్ని మరింత అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా40 వార్డులకు రూ.12 కోట్ల 60 లక్షలతో రోడ్లు కాలువలు నిర్మించేందుకు నిధులు విడుదలయ్యాయి. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డితో పాటు మున్సిపల్ చైర్మన్ కాచర్ల లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న, మున్సిపల్ వైస్ చైర్మన్లు శంషాద్ బేగం, వేముల జయరామిరెడ్డి, కోఆప్షన్ సభ్యులు రామకృష్ణ, కరీం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్‌లు లింగం నిర్మల, పెనుజూరు నాగరాజు, మాసపల్లి సాయికుమార్, చందామూరి నారాయణరెడ్డి, 40 వార్డుల కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జులు, కన్వీనర్లు, ఇంజనీరింగ్ విభాగం ఈఈ. సత్యనారాయణ, డిఇ మన్నూరప్ప, ఏఈలు హరీష్, ప్రతాప కలిసి బైక్ ర్యాలీగా అన్ని వార్డులలో పర్యటించారు. అనంతరం ఎమ్మెల్యే, చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, వార్డుల కౌన్సిలర్ల చేత శిలాఫలకాల ఆవిష్కరణ, పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ సాధారణ నిధులు జిజిఎంపి నిధులతో వార్డులలో కాలువలు రోడ్లు షెడ్యూల్ తేదీ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ధర్మవరం నియోజకవర్గానికి అనన్యమైన సేవలు అందిస్తూ, నిధులను విడుదల చేయడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గంలో తాను గుడ్ మార్నింగ్ పేరిట ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నానని తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకులు అభివృద్ధిని ఓర్వలేక తనపై బురద చల్లడం మానుకోవాలని తెలిపారు. ప్రతి వార్డులోనూ కేతిరెడ్డికి ఘనంగా ప్రజలు స్వాగతం పలికారు.

ఎన్నికల్లో వైసిపి పతనం ఖాయం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: 2024లో జరగనున్న ఎన్నికల్లో వైసీపీ పార్టీ పతనం ఖాయమని ధర్మవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. శుక్రవారం "బాబు షూరిటీ- భవిష్యత్ గ్యారెంటీ" పేరుతో బిల్వంపల్లి, నేలకోట తండా, నేలకోట, బుద్దారెడ్డి పల్లి, ఏలుకుంట్ల, తనకంటి వారిపల్లి తదితర గ్రామాలలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ గ్రామాల్లో పరిటాల శ్రీరామ్‌కు అపూర్వ ఆదరణ లభించింది. అనంతరం పరిటాల శ్రీరామ్ ఇంటింటికీ టిడిపి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చాక రైతులు మహిళలు నిరుద్యోగులు, బీసీలు ఇలా అన్ని వర్గాల అభ్యున్నతి కోసం ఈ పథకాలను కచ్చితంగా అమలు చేయనున్నట్లు చెప్పారు. గ్రామాలలో ఉన్న ప్రజలకు సర్పంచుల ద్వారా నిధులు రాకుండా ప్రభుత్వం చేసిందని, చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ధర్మవరంలో టిడిపి జెండా ఎగరడం, చంద్రబాబు ముఖ్యమంత్రి కావడం ఖాయమని పరిటాల శ్రీరామ్ తెలిపారు. కార్యక్రమంలో గోనుగుంట్ల విజయ్ కుమార్, కమతం కాటమయ్య, మహేష్ చౌదరి, కన్వీనర్ లక్ష్మన్న, మాజీ జడ్పిటిసి మేకల రామాంజనేయులు, మాజీ ఎంపీపీ వేణుగోపాల్ రెడ్డి, రమణ, రవి, జయప్రకాశ్ రెడ్డి, రామ్మోహన్, బిల్వంపల్లి బాబు పాల్గొన్నారు.

ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని లక్ష్మీ చెన్నకేశవ పురంలో శుక్రవారం వైద్య నారాయణ ధన్వంతరి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగేశ్వరరావు పురోహితుని సాహిత్యంలో వేదమంత్రాలు అర్చనలు చేసి భాజా భజంత్రీల నడుమ ర్యాలీగా వెళ్లి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం అన్నదానం చేశారు. తదుపరి కౌన్సిలర్ మేడాపురం వెంకటేష్ మాట్లాడుతూ ధన్వంతరి స్వామి ఆశీస్సులతో అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో వైద్య నారాయణ ధన్వంతరి దేవాలయం అధ్యక్షులు రామచంద్ర, కార్యదర్శి ఆంజనేయులు, కమిటీ సభ్యులు శ్రీనివాసులు, నరసింహులు, రామాంజనేయులు, తిరుపతయ్య, మూర్తి, లింగమయ్య, చలపతి పాల్గొన్నారు.

శాస్త్ర విజ్ఞానాన్ని పెంచుకోవాలి..

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులందరూ కూడా శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సామాన్య ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, నాగేంద్ర, భాస్కర్, చంద్ర, లీలా వతిలో తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం చెకుముకి టాలెంట్ పాఠశాల సాయి పరీక్ష హిందీ పండిట్ వేణుగోపాల అధ్యక్షతన పరీక్షలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్. ఆదిశేషు, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధిగా హాజరయ్యారు. వేణుగోపాల్ మాట్లాడుతూ ఇలాంటి పరీక్షలు విద్యార్థుల్లో నైపుణ్య జ్ఞానం, శాస్త్రీయ విజ్ఞానం కూడా పెరుగుతుందని తెలిపారు. మొత్తం 105 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిందన్నారు. సైన్స్ ఉపాధ్యాయులతో పాటు ఫిజికల్ డైరెక్టర్ నాగేంద్ర పరీక్ష నిర్వహణను పరిశీలిస్తూ, ప్రశ్నపత్రాలను విడుదల చేశారు.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రమణారెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులను సాధించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ అవుటాల రమణారెడ్డి తెలిపారు. శుక్రవారం పోతుల నాగేపల్లి గ్రామంలో ఖరీఫ్ 2023 పొలం బడికి సంబంధించిన క్షేత్ర దినోత్సవమును నిర్వహించారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన సలహాలు సూచనలను రైతులు పాటించాలని, అప్పుడే రైతులు వేసుకున్న పంటలకు తగిన ఫలితం ఉంటుందని తెలిపారు. సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయంలో సాగుచేసిన రైతులకు దిగుబడులను ధ్రువీకరించి, ఇవ్వడం ద్వారా అధిక ధరలకు విక్రయించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ నర్సిరెడ్డి, గ్రామ పెద్దలు వెంకటరామిరెడ్డి, పొలంబడి రైతు పోతిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, రైతు భరోసా సిబ్బంది- పూర్ణిమ, హాసిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగస్తులు ప్రజలకు అందుబాటులో ఉండాలి..

- ఎంపీడీవో సౌజన్యకుమారి

విశాలాంధ్ర-ధర్మవరం: గ్రామ సచివాలయ ఉద్యోగులు తప్పనిసరిగా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో సౌజన్య కుమారి తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని దర్శనమల, రావులచెరువు, ధర్మపురి పంచాయతీలో గల సచివాలయాలను వారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. అనంతరం సచివాలయ ఉద్యోగుల ఉద్యోగస్తులతో సమావేశాన్ని నిర్వహించి, ఇప్పటివరకు జరిగిన పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు రికార్డు లను కూడా తనిఖీ చేస్తూ, జిజిఎంపి, హౌసింగ్, జల్ జీవన్ మిషన్ పనుల పురోగతిపై సమీక్షను నిర్వహించారు. ప్రజల ద్వారా ఫిర్యాదులు అందితే కఠినమైన చర్యలు కూడా ఉంటాయని ఉద్యోగస్తులను హెచ్చరించారు. ఉద్యోగస్తులు తమవిధులను బాధ్యతతో, సేవాభావంతో నిర్వర్తించినప్పుడే, సచివాలయాలకు మంచి గుర్తింపు లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

- మాజీ ఎమ్మెల్యే సుధాకర్

విశాలాంధ్ర-రొళ్ల: దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని సత్యసాయి జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కే.సుధాకర్ పేర్కొన్నారు. మాజీ మంత్రి మాజీ ఏపీపిసిసి అధ్యక్షుడు సిడబ్ల్యూసి సభ్యులు డాక్టర్ నీలకంఠాపురం రఘువీరారెడ్డి ఆదేశాల మేరకు ప్రజల ఆశీస్సుల కోసం కాంగ్రెస్ ముందడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని దొడ్డేరి కాకి గ్రామ పంచాయతీలోని పలు గ్రామాల్లో మండల అధ్యక్షుడు డాక్టర్.గౌడప్ప ఆధ్వర్యంలో ప్రజలను పలకరిస్తూ వచ్చే 2024 ఎన్నికల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రతిఒక్కరూ అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని నీలకంఠాపురం రఘువీరారెడ్డి నేతృత్వంలో ప్రజలకు రేషన్ షాపులో తొమ్మిది రకాల నిత్యావసర సరుకులు, ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు రైతులకు విద్యుత్ సమస్య లేకుండా ప్రతి పంచాయతీలో విద్యుత్ సబ్‌స్టేషన్లు సీసీ రోడ్లు రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ఇన్సూరెన్స్ శ్రీరామిరెడ్డి తాగునీరు హంద్రీనీవా కాలువ ద్వారా చెరువులకు కృష్ణ జలాలు మహిళలకు పావుల వడ్డీకే రుణాలు అభయహస్తం పింఛన్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ మరిన్ని సంక్షేమ పథకాలతో పాటు ఇతర అభివృద్ధి చేపడతామని ప్రతి ఒక్కరికీ వివరించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఏపీకి ప్రత్యేక హోదాతో పాటు విభజన చట్టంలో ఉన్న ప్రతి హామీని అమలు పరుస్తారని రఘువీరారెడ్డికి కేంద్రమంత్రి పదవి కూడా వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు అనంతరం మడకశిర నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రతి గ్రామంలో ప్రజలు మాజీ ఎమ్మెల్యే సుధాకర్ గారిని ఆహ్వానిస్తూ స్వచ్ఛందంగా ఈసారి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం ఇస్తామని మహిళలు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున భరోసా కల్పించారు త్వరలోనే రఘువీరారెడ్డి అన్ని గ్రామాల్లో పర్యటిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్వర్.కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు డి.ఆర్ జ్యోతి.మడకశిర బాబు ప్రసాద్ నాయకులు జగన్నాథ్.శ్రీనివాస్ రెడ్డి, గంగారమ్, మాజీ సర్పంచ్ నాగరాజు, గంగప్ప, బ్యాడగేరి పరమేష్, హనుమంత రాయప్ప, కొత్తపల్లి రంగనాథ్. పూలనాగరాజు. మాజీ ఎంపిటిసి రంగప్ప పాల్గొన్నారు..

ఏపీ అభివృద్ధి టీడీపీతోనే ఆగిపోయింది

- బెదిరింపులు, దౌర్జన్యాలు వైసీపీతోనే మొదలయ్యాయి

- మాజీమంత్రి పరిటాల సునీత

విశాలాంధ్ర- చెన్నేకొత్తపల్లి: గత టీడీపీ హయాంలోని చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో నుంచి దిగిపోయిన నాటి నుండి ఏపీ అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిం దని మంత్రి పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని వివిధ కాలనీల్లో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని రెండో రోజు నిర్వహిం చారు. టిడిపి అధినేత ఇటీవల ప్రకటించిన మినీ మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ వారికి అందులో ఉన్న పథకాల గురించి అవగాహన కల్పించారు. ప్రధానంగా రోడ్లు, తాగునీరు, ఇళ్ల నిర్మాణం వంటి అంశాల గురించి సునీత పర్యటించిన కాలనీల ప్రజలు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో త్రాగునీటి పైపలైన్ ఎక్కడ దాకా వేశారో అక్కడే ఆగిపోయిందని గ్రామస్తులు అన్నారు. ఇళ్లు కట్టుకున్న కొత్త కాలనీలకు ఈ ప్రభుత్వం కనీసం మౌలిక వసతులు కల్పించలేదన్నారు. అధికారంలోకి వస్తే ఏదో ఉద్ధరిస్తామన్నట్లు హామీలు ఇచ్చారని కానీ ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. రాప్తాడు ఎమ్మెల్యే సోదరులకు బెదిరింపులు, దౌర్జన్యాల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలు తీర్చాలన్న దానిపై లేదని విమర్శించారు. ఈ మండలంలో వారు చేస్తున్న దౌర్జన్యాల గురించి ఎవరిని అడిగినా చెప్తారన్నారు. ప్రజలకు కనీసం మౌలిక వసతులు కల్పించనప్పుడు ఈ ఎమ్మెల్యే ఎందుకు ప్రభుత్వం ఎందుకన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల సమస్యలన్నీ తొలి ఆరు నెలల్లోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తాము ఇచ్చిన ప్రతి హామీని కచ్చితంగా నెరవేరుస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మండల ఇంచార్జి ఎల్.నారాయణ చౌదరి, బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు కుంటిమద్ది రంగయ్య, కన్వీనర్ ముత్యాల రెడ్డి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ ..

విశాలాంధ్ర-లేపాక్షి : గ్రామీణ ప్రాంతాలలో నుండి మండల స్థాయి వరకు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో ప్రజా ప్రతినిధులు ముందుండాలని ఎప్పటికప్పుడు మండల అధికారుల పర్యవేక్షణ కూడా చేస్తూ సమస్యల పరిష్కారానికి అందరూ కృషి చేద్దామని ఎంపీపీ వెంకటరత్నమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో నరసింహనాయుడు శాఖల వారిగా ఆయాశాఖ అధికారులతో మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాలలో మరుగుదొడ్లను ప్రభుత్వం ప్రత్యేకంగా అందిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నీటి సమస్య రాకుండా పంచాయతీలలో ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. జగనన్న గృహాలను వేగంగా నిర్మించుకోవాలన్నారు. ఉపాధిలో అందిస్తున్న పథకాల ద్వారా పంచాయతీలలో ఉన్న పనులను చేసుకోవచ్చున్నారు. కంచిసముద్రం ఎంపీటీసీ సభ్యుడు ఆదినారాయణ మాట్లాడుతూ జెడ్పీ పాఠశాల ఆవరణలో కాంపౌండ్ వాల్ లేక ఆకతాయిలు ఆడపిల్లల పట్ల పిచ్చివేషాలు వేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశానికి కొన్ని శాఖల అధికారులు హాజరుకాకపోవడంపట్ల ప్రజాప్రతినిధులు ఆగ్రహించారు. కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు అంజన్‌రెడ్డి, నీలావతి, తాసిల్దార్ బాబు, విద్యుత్‌శాఖ ఇంజనీర్ వెంకటేశులు, ఎంఈఓ నాగరాజు, డాక్టర్లు చిరంజీవి, రాజ్‌కుమార్, ఏవో శ్రీలత, సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీపీఎం పోరాటంతో పేదలకు న్యాయం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని వైద్య కళాశాలకు ఎదురుగా ఉన్న భూమిలో పేదలు గుడిసెలు వేసుకోవడంతో వాటిని ప్రభుత్వం రెండుసార్లు తొలగించడం జరిగింది. పేదలంతా హైకోర్టు ఆశ్రయించగా ఈనెల 20లోపు పేదలకు ఇళ్ల పట్టాలివ్వాలి లేదంటే స్థలాలలో పేదలు పక్కా ఇళ్ల నిర్మాణం పేదల హర్షాతి రేఖలతో వందలాది మందితో కలిసి ఇళ్ల నిర్మాణానికి శంకు స్థాపన చేసిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు నాయకులు పాల్గొన్నారు.

నాసా కాన్సెప్ట్‌కు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువులోని నారాయణ పాఠశాలలో 23 మంది విద్యార్థులు నాసా కాన్సెప్ట్‌లో పాల్గొనేందుకు అర్హత సాధించారు, స్పేస్ క్యాటగిరి, స్పేస్ మీనింగ్ ప్రాజెక్టులను త్వరలో ప్రదర్శించబోతున్నారు. ఎంపికైన విద్యార్థులను, ఏజీఎం రమేష్ బాబు, కోఆర్డినేటర్ ప్రేమ్ సాగర్ ప్రిన్సిపాల్ గురుప్రసాద్, అకాడమీ డీన్ విశ్వనాథ్. ఏవో రామ్మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు వారిని అభినందించారు. విద్యార్థులకు నాసా పుస్తకాలు అందజేశారు.

సంక్షేమ పథకాలతోనే పేదల జీవితాల్లో వెలుగు

- మడకశిర ఎమ్మెల్యే తిప్పే స్వామి

విశాలాంధ్ర-రొళ్ల: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతోనే పేదల జీవితంలో వెలుగు నింపుతారని మడకశిర ఎమ్మెల్యే తిప్పే స్వామి పేర్కొన్నారు. రొళ్ల సచివాలయంలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్‌కు జగన్ సీఎం ఎందుకు కావాలంటే కార్యక్రమానికి సంబంధించి ఇంటింటి ప్రచారం పట్ల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్. తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నాలుగున్నర ఏళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు, జె.సి.ఎస్ కన్వీనర్లు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొంటారన్నారు. గతంలో చంద్రబాబు నాయుడు అధికారంలోకి రావడా నికి 600 హామీలను ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలన్నింటినీ తుంగలో తొక్కారన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన సుదీర్ఘ పాదయాత్రలో అన్ని వర్గాల ప్రజల కష్టాలను చూసి ప్రజల కష్టాలు తీరుస్తానని హామీ ఇచ్చిన ఎన్నికల సమయంలో నవరత్నాలా మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హసీనా సుల్తానా, ఎంపీడీవో కల్లుమడి ఆజాద్, ఈ.ఓ.ఆర్.డి కృష్ణప్ప, జడ్పిటిసి అనంతరాజు, సింగల్‌విండో అధ్యక్షుడు మోతిరామ్ నాయక్, వైకాపా మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, జే.సి.ఎస్ కన్వీనర్ రంగనపల్లి నాగేంద్ర, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ అలుపనపల్లి శ్రీనివాస్, సర్పంచులు చిన్నరంగప్ప, సదాశివప్ప, ఎంపీటీసీలు సౌమ్య నాగేంద్ర, లింగరాజు, లక్ష్మిఎర్రగుంటప్ప పాల్గొన్నారు.

దళిత ద్రోహి ఎమ్మెల్యే తిప్పేస్వామి

నియోజకవర్గ ఎస్సీసెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి

విశాలాంధ్ర-రొళ్ల: నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విదంగా ఎమ్మెల్యే తిప్పేస్వామి దళితులను అణచి వేసారని నియోజకవర్గ ఎస్.సీ సెల్ ఉపాధ్యక్షులు కృష్ణమూర్తి మండిపడ్డారు. అతనికి మెదడు తలకాయలో లేదు మోకా లులో ఉందని అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని విమర్శించారు. గుండుమల తిప్పేస్వామీ ఈరన్నని తొక్కేస్తున్నాడని అంటున్నావే.. ఆరోజు ఈరన్న ని ఎమ్మెల్యేగా అనర్హుడిగా కోర్టు ద్వారా డిస్ క్వాలిఫై చేసావే మరీ ఆరోజు దళితజాతి గుర్తు రాలేదన్నారు. నిజమైన దళిత ద్రోహి నీవు కాదా.. ఈరన్నతో రహస్య బిజినెస్ లు కలిసి చేసి టిడిపి పార్టీలో అతనిని జీరోని చేసి..ఇక నీకు అడ్డు ఎవరు లేకూడదనే ఉద్దేశం నీది కాదన్నారు. గుండుమల తిప్పే స్వామి న్యాయవాదిగా పనిచేశారు.. పెద్దభూస్వాములు కూడా వారి కుటుం బం.. సారా ప్యాకెట్లు అమ్ముకునే ఖర్మ ఆయనకు ఏమి పట్టింది.. వంద రూపాయల నోటు చూడని రోజుల్లోనే వారు ధనికులన్నారు... నీవు డాక్టర్‌గా పనిచేసినప్పుడు రూ.15వేలు అయ్యే సర్జరీకి.. లక్ష రూపాయలు చేసి ప్రజలు రక్తం తాగవు.. ఎమ్మెల్యేగా గెలిచాక భూకబ్జాలు,అంగన్వాడీ పోస్టులు అమ్ముకోవడం, కేజీబీవీ స్కూల్,రెసిడెన్షియల్ స్కూల్లో విద్యార్థులు సీట్లు కోసం సిఫార్సు లెటర్లు కూడా అమ్ముకోవడం, ఉద్యోగులు ట్రాన్స్‌ఫర్ కోసం డబ్బులు తీసుకోవడం, రైతులు ట్రాన్స్‌ఫార్మర్ల కోసం నీ దగ్గరకు వస్తే వాళ్ళతో డబ్బులు వసూలు చేసి, ఆఖరికి తిరుమల దర్శణం లెటర్లు కూడా అమ్ముకోవడం ఎంపీటిసిలు జడ్పీటీసీలు నామినేటెడ్ పదవులు కూడా అమ్ముకోవడం జగమెరిగిన సత్యమన్నారు. హంద్రీ నీవా జలాలు మడకశిర చెరువులకు గుండమల తిప్పేస్వామి తీసుకొస్తే తాను తెచ్చానని చెప్పుకోవడం దుర్మార్గమన్నారు.

జాతీయస్థాయి పోటీలకు విద్యార్థిని పావని ఎంపిక..

విశాలాంధ్ర-లేపాక్షి: పులమతి జెడ్పీ ఉన్నత పాఠశా లలో పదో తరగతి చదువుతున్న పావని ఫుడ్‌బాల్ గేమ్‌లో జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెడ్మాస్టర్ సుబ్బారావు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలు ఎమ్మిగనూరులో ప్రతిభ కనబరిచి జిల్లా జట్టు రెండవ స్థానంలో నిలిచిన ఫలితంగా 67వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జాతీయస్థాయి పోటీలు డిసెంబర్‌లో బీహార్ రాష్ట్రం పాట్నాలో జరుగుతాయని తెలిపారు. విద్యార్థిని ఎంపిక పట్ల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ మంజునాథ్, సర్పంచ్ అశ్వత్ నారాయణ, జెకె ప్రభాకర్ విద్యార్థినిని అభినందించినట్లు పాఠశాల హెచ్ రామాంజనేయులు తెలిపారు.

జూపూడీ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు..

విశాలాంధ్ర-గోరంట్ల: వైసీపీ నాయకులు, మంత్రులు ఎమ్మెల్యేలు అందరూ ఇంతేనా.. మాట్లాడేటప్పుడు కనీసం సామాజిక స్పృహ ఉండి మాట్లాడుతారో లేక కళ్ళు నెత్తిన పెట్టుకొని మాట్లాడుతారో అర్థంకావటం లేదని బిజెపి జిల్లా అధ్యక్షులు జీఎం.శేఖర్ పేర్కొన్నారు. కావలిలో జరిగిన సామాజిక సాధికారిక బస్సు యాత్రలో బ్రాహ్మణ కులాన్ని ఘోరంగా అవమానపరిచిన రాష్ట్ర ఎస్సీసెల్ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు తీరును ఎండగట్టారు. రాష్ట్ర మంత్రులు, రాజ్యసభ సభ్యులు ఎమ్మెల్యేలు సాక్షిగా.. అంటరాని కులంగా భావించే మన కాళ్ళను బ్రాహ్మణులు పట్టుకునే స్థాయికి తీసుకొచ్చిన జగనన్నకు హ్యాట్సాఫ్ అంటూ అతిథులు ముందు బూట్ కాలు టీపాయ్‌పై పెట్టి జూపూడి వికృత హావభావాలతో మాట్లాడటం ఆయన సంస్కారానికి నిదర్శనం అన్నారు. ఇప్పటికైనా వైసీపీలో ఉన్న బ్రాహ్మ ణులకు ఆ పార్టీ నాయకుల నిజస్వరూపం అర్థమైతే చాలన్నారు. జూపూడి ప్రభా కరరావు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శనివారం 11,నవంబర్ 2023

రైతులకు రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు అందించాలి

విశాలాంధ్ర-శింగనమల : మండల వ్యాప్తంగా వరుస కరువులతో గతంలో ఎన్నడూ లేని విధంగా విలయ తాండవం సృష్టిస్తున్నదని , రైతులను కూలీలను ప్రభుత్వంఆదుకోవాలని, గార్లదిన్నె మండల సిపిఐ కార్యదర్శి శర్మ స్ వలి ఆధ్వర్యంలో శుక్రవారం కల్లూరు ఆర్ఎస్ సచివాలయ కార్యదర్శి కి వినతిపత్రం అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులువేసిన ప్రతి పంట ఎండిపోయి అపార నష్టం సంభవించిందని, మండల వ్యాప్తంగా కరువు తో అలమటిస్తున్నారని, రైతులను, కూలీలను ప్రభుత్వంఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు,వరుస కరువులవల్ల రైతాంగం ఆర్థికంగాచితికిపోయారని, అప్పులు పెరిగిపోయి రైతుల ఆత్మహత్యల పరంపర కొనసాగుతోందని, ఇలాంటి పరిస్థితుల్లో రైతులను కూలీలను అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చౌడప్ప, చిరంజీవి, వెంకటేశు నారాయణస్వామి, ఆది ,భాష వన్నూర్ వలి,తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని అధికారంలోకి తెద్దాం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్ : వైసిపిని ప్రభుత్వాన్ని తరిమి కొట్టి టిడిపిని అధికారంలోకి తెద్దామని టీడీపీ అర్బన్ శ్రేణులు అన్నారు. అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశాల మేరకు నగరంలోని 10, 46, 47, 48 డివిజన్లతో పాటు తపోవనంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అర్బన్ టిడిపి నాయకులు దళవాయి వెంకటనారాయణ, ఈటె స్వామిదాస్,వన్నూర్, బోయ మూర్తి మాట్లాడుతూ పేద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు టిడిపితోనే భవిష్యత్తు ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో టిడిపిని గెలిపించాలన్నారు.పరిశీలకులు సురేంద్ర , చిరోళ్ళ రామాంజనేయులు, పోతుల లక్ష్మీనరసింహులు, జేయం భాష, టైలర్ సీనా,దలవాయి రమాదేవి, మహేశ్వరి, వంక దారి వెంకటకృష్ణ, వెంకటేష్, పావురాల శేఖర్,దేవి,వెంకటలక్ష్మి,వరలక్ష్మి,మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి జగనే ఎందుకు కావాలి

విశాలాంధ్ర-యాడికి : మండల కేంద్రంలోని పంచాయితీ కార్యాలయంలో సచివాలయం -2 కి సంబందించి ఎంపీడీఓ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండల కన్వీనర్ బొంబాయి రమేష్ నాయుడు హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన నవరత్నాలుతో పాటు దాదాపు 33రకాల పథకాల ద్వారా ఒక్క యాడికి -2సచివాలయంకి మాత్రమే రూ.31,74,26,999/- అక్షరాలా ముప్పై ఒక్క కోటి డెబ్బై నాలుగు లక్షల ఇరవై అరువేల తొమ్మిది వందల తొంబై తొమ్మిది రూపాయలు ప్రజలకు ప్రత్యక్ష, పరోక్ష ప్రయోజనాల ద్వారా లబ్ది చేకూరింది అని తెలిపారు.ఇలా ప్రతి సచివాలయంలో వివిధ పథకాల ద్వారా కొన్ని కోట్లలో లబ్ది పొందుతున్నారు కాబట్టి మళ్ళీ ఇలాంటి పాలనే కావాలంటే ఆంధ్రప్రదేశ్ కు వై యస్ జగన్ మోహన్ రెడ్డి గారే సీఎం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఈఓ ఆర్ డి వెంకటేశ్వర్లు, ఈఓ ఎర్రిస్వామి, సర్పంచ్ పందు అనురాధ,ఉపసర్పంచ్ కాస చంద్రమోహన్,మాజీ జడ్పీటీసీ వెంకటరామిరెడ్డి,వైస్ ఎంపీపీ చెన్నప్ప, ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, వార్డ్ మెంబెర్స్ గుంత తిరుపతి,మేకల రామచంద్ర,బాలపెద్దయ్య, శ్రీధర్,ఎస్సి సెల్ కన్వీనర్ పందు శ్రీరాములు మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి సైన్స్ సంబరాలు

విశాలాంధ్ర-రాప్తాడు: మండలం లోని హంపాపురం జెడ్పీహెచ్ఎస్ లో చెకు ముకి సైన్స్ సంబరాలు ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయిని చెన్నకేశవులు చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ ప్రశ్నపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందించడానికి సైన్స్ పట్ల ఆసక్తి, అనురక్తిని కలిగించి నూతన ప్రయోగ ఆవిష్కరణల కోసం చెకుముకి సైన్స్ సంబరాలు ఉపయోగపడతాయన్నారు. జేవీవీ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ మాట్లాడుతూ సైన్సు కు ప్రయోగమే ప్రాణమని.. విద్యార్థుల్లో మూఢ విశ్వాసాలను తొలగించి శాస్త్రీయ ఆలోచనల వైపు మళ్లించడానికి. విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకశక్తిని వెలికితీసి శాస్త్రీయ సమాజ నిర్మాణంలో భాగస్వాములు చేయడానికి జేవీవీ కృషి చేస్తోందన్నారు. రాప్తాడు మండలంలో శుక్రవారం గొద్దిరెడ్డిపల్లి, మరూరు, బండమీదపల్లి, హంపాపురం, గ్రామాల్లో గల జెడ్పీహెచ్ఎస్, విన్సెంట్ డిపాల్ స్కూల్, కేజీబీవీ, ఏపీ మోడల్ స్కూల్ పాఠశాలలు విద్యార్థులు చెకుముకి సైన్స్ సంబరాలలో భాగంగా జరిగిన టాలెంట్ టెస్టలో 500 మంది పాల్గొనగా జిల్లా వ్యాప్తంగా 25 వేల మంది విద్యార్థులు ఈ పరీక్షలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ఓబులు పతి, కుల్లాయప్ప, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు ఆనంద్, హనుమంతు, విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయినులు శైలజ, పద్మశ్రీ, కరుణాకర్, ఆదెప్ప, పీడీ ముస్తఫా, తస్లీం, విద్యా కమిటీ సభ్యులు రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రంలో టమోటా బాక్సులకు నిప్పు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం : కళ్యాణదుర్గం మండలం కొండాపురంలో రైతు శ్రీనివా సులు వ్యవసాయ క్షేత్రంలో 200 టమోటా బాక్సులకు గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టారు. శుక్రవారం తెల్లవారుజా మున జరిగిన ఈ సంఘటనలో రైతు శ్రీనివాసులకు సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లినట్లు గుర్తిం చారు. టమోటా మద్దతు ధర బాగుండటంతో రైతు వ్యాపారస్తుల నుంచి 200 టమోటా బాక్సులను తీసుకువచ్చి నిల్వ ఉంచుకున్నాడు. ఇది గమనించిన దుండగులు వాటికి నిప్పు పెట్టి పూర్తిగా కాల్చివేశారు. మోటారుకు తీసుకువెళ్లిన వైరు, పైపులు, స్టార్టర్ పెట్టే అన్ని కూడా ధ్వంసమయ్యాయి. శుక్రవారం ఉదయం వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లిన రైతుకు బూడిద కనిపించడంతో కన్నీరు మున్నీరయ్యాడు. కళ్యాణదుర్గం రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసిన రైతు శ్రీనివాసులు దుండగులను గుర్తించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

రైజ్ టు గ్లోరీని విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : కరువు ప్రాంతానికి కంపెనీలు తీసుకువచ్చిన దార్శనికుడు చంద్రబాబు కోసం ప్రొఫెషనల్ చేపట్టిన రైజ్ టూ గ్లోరీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం అర్బన్ టీడీపీ కార్యాలయంలో రైజ్ టు గ్లోరీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ శనివారం ఎం.వై.ఆర్ ఫంక్షన్ హాల్లో మధ్యాహ్నం ప్రొఫెషనల్ చేపట్టిన రైస్ టు గ్లోరీ కార్యక్రమంలో భాగంగా కరువు సీమకు మాజీ సీఎం నారా చంద్రబాబు అనేక పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, మళ్లీ గెలిపిస్తే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను రూపుమాపుతారని మేధావులు ఆలోచించాలని కోరారు. రైజ్ టు గ్లోరీ నిర్వాహకులు, మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ, మాజీ కార్పొరేటర్ సంగా తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
జాతీయ తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
శ్రీసత్యసాయి జిల్లా లో క్రింద కనబరిచిన మండలాలకు విలేకరులు కావలెను. వార్తలు వ్రాయ కలిగిన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.
1.అమరాపురం 2.పరిగి 3.చెన్నెకొత్తపల్లి 4.రామగిరి, 5.కనగానపల్లి 6.తాడిమర్రి 7.గాండ్లపెంట 8.కదిరి రూరల్ 9.మడకశిర రూరల్ 10.హిందుపురం రూరల్
సత్యసాయి జిల్లా కేంద్రం లో క్రైమ్,విద్య,వైద్యం,పుట్టపర్తిరూరల్
ఎస్.జయనందన రెడ్డి, విశాలాంధ్ర బ్యూరో
శ్రీసత్యసాయి జిల్లా, ఫోన్ : 99639 15264

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించండి

విశాలాంధ్ర-ఉరవకొండ : పెన్షనర్ల యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉరవకొండ సబ్ ట్రెజరీ అధికారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు క్రిష్టప్ప మాట్లాడు తూ పెన్షనర్లకు ప్రతినెల మొదటి తేదీని పెన్షన్ జమ చేయాలని, అంత్యక్రియలకు చెల్లించే 25వేల రూపాయల నగదును కనీసం వారంలోపు జమ చేయాలని, డాక్టర్స్ అరియర్స్ వెంటనే చెల్లించాలని, పిఆర్సి 2022 కి సంబంధించిన స్లిప్పులను వ్యక్తిగతంగా అందచేయాలని, బకాయి పడ్డ డిఆర్ ను వెంటనే విడుదల చేయాలని, మెడికల్ రియంబర్స్ మెంటును కూడా వెంటనే చెల్లించాలని వీటితోపాటు సబ్ ట్రెజరీ కార్యాలయ పరిధిలో ఉన్న విశ్రాంతి ఉద్యోగుల యొక్క చిన్న చిన్న పనులను కూడా వెంటనే చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర-లేపాక్షి : గత పది సంవత్సరాల క్రితం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇల్లు లేని నిరుపేదల కోసం ఏర్పాటు చేసిన నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ లో ఆరు సంవత్సరాల క్రితం కాలనీవాసుల ఆరాధ్య దైవంగా మారెమ్మను ప్రతిష్టించి నేడు దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేయడం జరుగుతుందని సిపిఐ మండల కార్యదర్శి శివప్ప తెలిపారు. శుక్రవారం ఉదయం కాలనీ మహిళలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమాలు చేసి భూమి పూజ నిర్వహించారు. కొద్ది రోజుల్లోనే వేగంగా ఈ నిర్మాణం పూర్తి చేసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నారాయణరెడ్డి, మండల సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్, బాలు, విజయ్ కుమార్ ,రాము, వెంకటేష్ రవి సుశీల రోజా గుల్జర్ కాంతమ్మ ,తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం

ఎంపీ తలారి రంగయ్య, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి



విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో పేద ప్రజలు అభివృద్ధి సాధించాలంటే అది ఒక్క జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి, అన్నారు. శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గం వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామం సచివాలయం-3 లో "వై ఏపీ నీడ్స్ వైఎస్ జగన్" కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.ముందుగా అధికారులు, సచివాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలో వివరించారు. అనంతరం సంక్షేమ లబ్ధి వివరాలతో కూడిన బోర్డును, జగనే ఎందుకు కావాలో తెలియ చెప్పే బుక్లెట్ లను ఆవిష్కరించారు. రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇదే సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లో చంద్రబాబు నమ్మదగిన వ్యక్తి కాదన్న విషయాన్ని ప్రజలు గుర్తుంచుకోవాలని అందుకనుగుణగానే గతంలో చంద్రబాబు చేసిన మోసాలు మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజా ప్రతినిధులు అధికారులు,నాయకులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర- రాప్తాడు: వైసిపి ప్రభుత్వం అధికారికంలోకి వచ్చిన నాలుగున్నరేళ్లుగా గ్రామాల్లో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్నా మని జడ్పీటిసి పసుపుల హేమావతి ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి అన్నారు. రాప్తాడు మండలం ఎం.చెర్లోపల్లి గ్రామసచివాలయంలో శుక్రవారం జగన్ ఎందుకు కావాలంటే అనే కార్యక్రమాన్ని ఎంపీడీఓ సాల్మన్ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మునివేలు, వైసీపీ కన్వీనర్ జూటూరు శేఖర్, యూత్ కన్వీనర్ సత్తిరెడ్డి, ఎంపీటీసీ భోగే లక్ష్మీదేవి, రామచంద్రారెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు పసుపుల శేఖర్, బుడగ నాగరాజు, పాలవాయి రామాంజనేయులు, నరసింహ గౌడ్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేసిన జగన్

విశాలాంధ్ర - ఆత్మకూరు : నవరత్నాల పేరుతో సీఎం జగన్ ప్రజలను మోసం చేశారని టిడిపి మండల కన్వీనర్ ముట్టాల శ్రీనివాసులు విమర్శించారు. ఆత్మకూరు మండలం గొరిదిండ్ల గ్రామంలో బాబుతో నేను కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఎలాంటి అవినీతి అక్రమాలు చేయకపోయినా చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపించారన్నారు. మద్యపాన నిషేధం, వద్దులకు పెన్షన్ రూ.3వేలు చేస్తానని చెప్పి వీటిని అమలు చేయలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో జగన్ రెడ్డిని ఇంటికి పంపాలంటే టిడిపికి మద్దతు ఇవ్వాలని కోరారు. అనంతరం మినీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నారాయణస్వామి, బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి వడ్డే నాగేంద్ర, వెంకటనారాయణ, మాజీ జెడ్పిటిసి కుల్లాయప్ప, మాజీ డీలర్ బాలానాయక్, మాజీ ఎంపిటిసి రాము, సందీప్ చౌదరి, సత్యనారాయణచౌదరి ఆనంద్, బుడ్డన్న, చంద్రుడు, హనుమంతు, సోము, పూజారి లింగప్ప, పూజారి నారాయణ, మలకప్ప, ముట్టాల నరసింహులు, మదిగుబ్బ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: అర్హులైన ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలు అందించారని,ఎంపీపీ గాయత్రి రెడ్డప్పరెడ్డి, మేజర్ గ్రామపం చాయతీ సర్పంచ్ రాధా నాగరాజు తెలిపారు. కొత్తచెరువులోని ఒకటవ సచివాల యం వద్ద వైఎపి నీడ్స్ అనే కార్యక్రమాన్ని గురువారం రాత్రి ఇంటింటా తిరిగి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు.కరపత్రాలను పంపిణీ చేశా రు. స్థానిక నాయకులతో కలిసి సహబంతి భోజనాలు చేశారు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ఇంకా ఎవరికైనా ఈ పథకాలు అందుకుంటే తక్షణమే దరఖాస్తులు చేసుకుంటే వారికి అందజేయడం జరుగుతుందన్నారు.సచివాలయ ఉద్యోగులు వాలంటరీలో ప్రతి ఇంటా తిరిగి ప్రజలకు ఏవైనా సమస్యలుంటే వాటిని పరిష్కరించాలన్నారు అనంతరం సచివాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్ ,జిల్లా వక్కొర్డు ఉపాధ్యక్షుడు షాజహాన్,ఎంపీటీసీ లక్ష్మీదేవి,సోమశేఖర్ రెడ్డి,అశోకు.కృష్ణమూర్తి,భాస్కర,ప్రభావతి,సుబ్బారావు పాల్గొన్నారు.

జర్నలిస్టులు ఎమ్మెల్యేకి ఘన సన్మానం

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నియోజకవర్గానికి సంబంధించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారు ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎమ్మెల్యే శంకర్ నారాయణను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రతి విలేకరికి మూడు సెంట్లు స్థలము ఇవ్వనున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఎమ్మెల్యేని సన్మానించి ఎమ్మెల్యేకు స్వీట్లు పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ గీత రామ్మోహన్ రెడ్డి జెడ్పిటిసి శ్రీరాములు సింగల్ విండో ప్రెసిడెంట్ సూర్య ప్రకాష్ రెడ్డి మండల కన్వీనర్ బాబు కౌన్సిలర్ తయుబ్ రామాంజనేయులు పాత్రికేయులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ బియ్యం నెలనెలా తమకు సక్రమంగా అందడం లేదని ఆరోపిస్తూ శుక్రవారం ఉరవకొండ తాహసిల్దార్ శ్రీధర్ మూర్తికి మహిళా లబ్ధిదారులు ఫిర్యాదు చేశారు. శుక్రవారం ఉరవకొండ పట్టణంలోని 8వ వార్డు పోస్ట్ ఆఫీస్ ప్రధాన కార్యాలయం సమీపంలో నెంబర్ 20 షాప్‌కి చెందిన డీలం బియ్యం పంపిణీ చేయడంలో జాప్యం చేస్తున్నారని తెలిపారు. రేషన్ పంపిణీ చేసే వాహనం కూడా తమ కాలనీకి రావడం లేదని పేర్కొన్నారు. వేరే షాపు డీలర్ వద్ద తాసిల్దార్ మాట్లాడుతూ రేషన్ వాహనం లబ్ధిదారుల ఇంటి ముందుకి వచ్చి బియ్యం సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీఇచ్చారు.తీరు మార్చుకోవాలని డీలర్‌ను హెచ్చరించారు.

ప్రభుత్వ పాఠశాలలో అసౌకర్యాలు

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని పూలుకుంటపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 103 మంది విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యాల కోసం ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి టాయిలెట్ల సదుపాయాన్ని కలిగించింది.అనేక రోజుల నుండి టాయిలెట్లు నిండిపోయి నాళాలు తేలాడుతు అత్యంత దుర్వాసనలు వెదజల్లుతున్నా వాటిని శుభ్రపరచకపోవడంతో విద్యార్థినిలు వందలాది మీటర్ల దూరంలో ఉన్న ప్రమాదకరమైన చెట్ల పొదల్లోకి, పొలాల్లోకి టాయిలెట్లకు వెళ్ళవలసి వస్తోందని, ఉపాధ్యాయులు మాత్రం వీటిని ఏమాత్రం పట్టించుకోకుండా, త్రాగునీరు సౌకర్యం కూడా కల్పించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఇప్పటికైన ఉన్నతాధికారులు మా పాఠశాలను సందర్శించి పాఠశాలలోని అసౌకర్యాలను తొలగించే విధంగా తగు చర్యలు తీసుకుని, సౌకర్యాలను కల్పించాలని విద్యార్థిని విద్యార్థులు కోరారు.

స్మశానానికి స్థలం కేటాయించండి

విశాలాంధ్ర-బత్తలపల్లి: బత్తలపల్లిలో హిందూ స్మశానం లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే స్మశానానికి ఐదు ఎకరాలు భూమిని కేటాయించాలని బత్తలపల్లి మాజీ ఎంపీపీ జక్కంపూడి సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కమతం కాటమయ్య, రైతు సంఘం నాయకుడు కుల్లాయప్ప తదితరులు కలిసి తహసిల్దార్ యుగేశ్వరీదేవిని కోరారు. శుక్రవారం వారు మాట్లాడుతూ దాదాపు పదివేల పైగా జనాభా ఉన్న గ్రామానికి స్మశానం లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామ సమీపంలో భూమిని కేటాయించాలని కోరారు.

బాబు షూరిటీతోనే భవిష్యత్తుకు గ్యారెంటీ

విశాలాంధ్ర-రామగిరి: టిడిపి అధినేత మాజీ సీఎం చంద్రబాబు తోనే భవిష్యత్తు తరాలకు మంచి జరుగుతుందని తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు అన్నారు. రామగిరి మండలం నసనకోట పంచాయతీ నసనకోట గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు గురించి కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ డి.పోతన్న, బూత్ కన్వీనర్ రాము, షణ్ముఖ గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న, ఎంపీటీసీ శ్రీనివాసులు, కాంతస్వామి,ధర్మవరం ముత్యాలు,రమణ, రామలింగ తదితరులు పాల్గొన్నారు.

మండల వ్యాప్తంగా విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండల వ్యాప్తంగా విద్యుత్ వినియోగదారులకు, రేపు అనగా ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 వరకు కొన్ని అనివార్య కారణాల వలన విద్యుత్ అంతరాయం జరుగును, కనుక మండల వ్యాప్తంగాప్రజలు సహకరించగలరని మండల విద్యుత్ ఏఈ పేర్కొన్నారు.

జగన్ పాలన పేదలకు ఒక వరం

విశాలాంధ్ర-చిలమత్తూరు: రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం సంక్షేమ పాలన అద్భుతంగా ఉందని ఎంపీపీ పురుషోత్తమ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ రాష్ట్రానికి ఎందుకు కావాలని కార్యక్రమాన్ని శుక్రవారం సచివాలయంలో నిర్వహించారు అనంతరం గత ప్రభుత్వం కంటే జగన్ పాలన పేదలకువరముల మారిందని అన్నారు. ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు వాలంటరీ ద్వారా సచివాలయం ఉద్యోగుల ద్వారా అందుతున్నయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్ కృష్ణ, మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, సర్పంచ్ సంధ్య, సింగిల్ విండ ప్రెసిడెంట్ దివాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, ఎంపీటీసీ రఘు, హరి, షాకీర్, రవీంద్రారెడ్డి, వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - గుడిబండ : మండల కేంద్రంలో ఆంధ్ర ప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో మండల అధ్యక్షుడు యంజరేగౌడు మాట్లాడుతూ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంపీడీవో రామారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం ద్వారా గ్రామ వాలంటీర్లు గృహసారతులు ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రతి ఇంటికి వెళ్లి వివరించి ప్రజలకు అవసరమైన తదితర అవసరాలను ఈ కేవైసీ చేసి ప్రజలకు అందుబాటులో నుండి పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి భూతరాజు, ఈఓఆర్డి నాగరాజునాయక్,మండల అగ్రికల్చర్ వీరనరేష్,మండల సచివాలయాల కన్వీనర్‌శివకుమార్,సింగిల్ విండో అధ్యక్షుడు చంద్రశేఖర్, పాల్గొన్నారు.

పశంస పత్రాన్ని అందుకున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు.

విశాలాంధ్ర - అగళి : రాష్ట్ర బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి మీనాక్షి చేతుల మీదుగా ప్రతిభా పురస్కార పత్రాన్ని అందుకున్నారు. ఆదర్శ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థి పి యశ్వంత్ కూరగాయల వ్యర్థాలతో తక్కువ ఖర్చుతో విద్యుత్ ఉత్పత్తి చేసుకోవడంతోపాటు గ్యాస్ ఉత్పత్తిని తక్కువ ఖర్చుతో తయారు చేయడంలో ప్రతిభ కనబరచిన విషయం తెలిసిందే విద్యార్థి యశ్వంత్ కు గైడ్ చేసిన సైన్స్ ఉపాధ్యాయులు వలీఫాతుల్లా షేక్ ను కూడా డీఈవో మీనాక్షి అభినందించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మారుమూల ప్రాంతంలో ని ఆదర్శ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థి రాష్ట్రస్థాయి పోటీలో ఎంపికై ప్రతిభ కనబరచి ప్రశంసా పత్రాన్ని అందుకోవడం పట్ల పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, అభినందనలు తెలియజేశారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

విశాలాంధ్ర-గోరంట్ల: శ్రీ సత్య సాయి జిల్లా గోరంట్ల మండలం లోని కోరేవాండ్ల పల్లి క్రాస్ వద్ద అక్రమ రవాణా చేస్తున్న 26 క్వింటాళ్ళ (140 బ్యాగులు)పిడి ఎస్ బియ్యమును మరియు కే ఏ 50-ఏ 6767 నెంబరు గల అశోక్ లేలాండ్ వాహనాన్ని సీజ్ చేసారు. నిందితులైన 1)శిరగం హరినాథ్ రెడ్డి ఓడిసీ మండలం మల్లాపల్లి మరియు 2)కదిరి నరేష్ (డ్రైవర్) లపై గోరంట్ల పోలీసు స్టేషన్ నందు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు, విజిలెన్స్ దాడులలో సీఐ వి. వెంకటరమణ, ఏస్ ఐ పి. ఫణింద్రనాథ్ రెడ్డి, ఏ ఈఈలు టి.రాజశేఖర్,ఎల్. రవీంద్రనాథ్, సి ఎస్ డి టి కె. రాజా తాడిపత్రి మరియు గోరంట్ల ఆర్ ఐ ఎస్.సోమశేఖర్ రెడ్డి,వీఆర్వో మన్సూర్ బాషా పాల్గొన్నారు. అనంతరం రేషన్ బియ్యం గోరంట్ల పౌరసరఫరాల గోదాముకు అప్పగించారు.

గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంను జాగ్రత్తగా కాపాడుకోవాలి

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రతి గర్భిణీ స్త్రీ కూడా తమ ఆరోగ్యమును జాగ్రత్తగా చూసుకోవాలని, మంచి పౌష్టిక ఆహారాన్ని కూడా భుజించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు తల్లం నారాయణమూర్తి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గౌతమి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని శివానగర్లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో గర్భిణీ స్త్రీలకు దాత జింకా చిన్నప్ప, డాక్టర్ గౌతమి, సంస్థ సభ్యుల ద్వారా పండ్లను పంపిణీ చేశారు. అనంతరం నారాయణమూర్తి, డాక్టర్ గౌతమి, దాత జింకా చిన్న పలు మాట్లాడుతూ ఏ కుటుంబంలోనైనా సరే గర్భిణీ స్త్రీలు ఉన్నప్పుడు, కుటుంబ సభ్యులు కూడా ఆ గర్భిణీ పట్ల ప్రేమానురాగాలతో పాటు ఆరోగ్యం పట్ల శ్రద్ధను వహించాలని తెలిపారు. ప్రతినెల ప్రభుత్వ ఆసుపత్రిలో టీకాలు వేయించుకోవాలని, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్య చికిత్సల ద్వారా చూపించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవం చేయించుకోవాలన్నారు. దీంతో ప్రభుత్వ పరంగా వచ్చే వైద్య పథకాలు అందుతాయని తెలిపారు. గర్భిణీ స్త్రీలు వైద్యం పట్ల నిర్లక్ష్యం వహిస్తే, ప్రాణానికే ముప్పు అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు జింకా చిన్నప్ప దాతగా వ్యవహరించడం పట్ల అభినందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చిన్నప్ప, కోశాధికారి కృష్ణయ్య, డైరెక్టర్లు వేణుగోపాల్, రామకృష్ణ చంద్రశేఖర్, మనోహర్, చంద్రశేఖర్, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

త్రిపుర గవర్నర్ ను కలిసిన అంబటి సతీష్

విశాలాంధ్ర-ధర్మవరం: ఇటీవల నూతనంగా త్రిపుర రాష్ట్ర గవర్నర్గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డిని ధర్మవరం పట్టణానికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులు అంబటి సతీష్ కుమార్ హైదరాబాదులోని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. తదుపరి రాష్ట్ర విషయాలపై వారు చర్చించడం జరిగింది.

సైన్స్ అభివృద్ధికి మూలం అవుతుంది

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రశ్నలు మాత్రమే సైన్స్ అభివృద్ధికి మూలం అవుతాయని బివిఎస్సార్ మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాపతి తెలిపారు. శుక్రవారం చెక్కుముఖి సైన్స్ సంబరాలను జరుపుకున్నారు. అనంతరం జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, హెచ్ఎం ఉమాపతి మాట్లాడుతూ చంద్రయాన్-3 విజయవంతంతో చంద్రుని దక్షిణ ధ్రువము పైన కాలుపెట్టి ప్రపంచం గర్వించదగ్గ స్థాయికి మనదేశంలో ఎదగడంలో సైన్సు, శాస్త్రవేత్తల పాత్ర వెలకట్టలేనిదని తెలిపారు. ఈ కార్యక్రమములో ఉపాధ్యాయులు రామకృష్ణ నాయక్, సైన్స్ ఉపాధ్యాయులు శివరత్న, పార్వతమ్మ, సుజాత, శ్రీలత, శ్రీనివాసులు తో పాటు విద్యార్థినీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగన్ ను గద్దె దించి చంద్రబాబును గెలిపించుకుందాం

విశాలాంధ్ర-ఎన్‌పికుంట: వైయస్ జగన్ ప్రభుత్వాన్ని గద్దే దించి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఎన్నుకోవాల్సిన సమయం ఆసన్నమైందని బీసీల భరోసా బాటలో భాగంగా శుక్రవారం వంకమద్దిలో కుమ్మర శాలివాహన సాధికార సమితి సమావేశం నిర్వహించారు. కుమ్మర శాలివాహన సాధికార సమితి సంఘం సమావేశాన్ని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కుమ్మర నరసింహులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి కుమ్మర శాలివాహన సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మదనాపు పోతులయ్య ఆధ్వర్యంలో బీసీల భరోసా బాట కార్యక్రమాన్ని వంకమద్ది లో తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించేందుకు ప్రతి ఒక్కరూ ముందుండి నడిపించి పార్టీ విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. వంక మద్ది లోని కుమ్మరి కూడా తెలుగుదేశం పార్టీతో కలిసి ముందుకు వెళ్లే పార్టీ విజయానికి ముందుండాలని బీసీలు పిలుపునిచ్చారు. సమావేశానికి హిందూపురం పార్లమెంట్ సాధికార సమితి కన్వీనర్ రామాంజనేయులు అధ్యక్షత వహించారు. సాధికార సమితి స్టేట్ మెంబర్ ఓబులపతి, మాజీ సర్పంచ్ కుల్లాయమ్మ, సూర్యనారాయణ, నాగేంద్ర, గంగాధర్, భద్రయ్య, రామదాసు, తిప్పయ్య ,నాగార్జున, రామకృష్ణ, లక్ష్మమ్మ, చిన్న నరసింహులు, తదితరులు పాల్గొన్నారు..

ఉచిత న్యాయ సదస్సు

విశాలాంధ్ర - రామగిరి : మండలంలోని కుంటిమద్ది గ్రామంలో ప్రముఖ స్వచ్ఛంద సంస్థ టింబక్టు కలెక్టివ్ ఆధ్వర్యంలో మహిళా శక్తి సొసైటీ పాలకవర్గం సమావేశంలో భాగంగా ఆసంస్థ ప్రతినిధి సుజాత ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత న్యాయ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. గృహహింస వల్ల మహిళలు ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటున్నారో.. వాటిని ఎలా పరిష్కరించాలి.. ఎలాంటి చట్టాలు ఉన్నాయనే వాటి మీద నాటక రూపంలో ప్రదర్శన చేశారు సొసైటీ ప్రధాన కార్యనిర్వహణాధికారి కవిత మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర ఎనలేనిదని కొనియాడారు. మహాశక్తి సీఈఓ రమీజా, టింబక్టు కలెక్టివ్ ప్రోగ్రాం అసోసియేట్ గౌరీ, మహాశక్తి ఇంటెలిజెన్స్ అశ్విని తదితరులు హాజరయ్యారు.